## కాలము దాటని కథ

ప్రేమకుమార్ నటుడు, దర్శకుడు, నిర్మాత కూడాను. అతని సినిమాల్లో అతనే హీరో. అతగాడు దర్శకత్వం వహించిన ఆరు సినిమాలూ శతదినోత్సవం జరుపుకున్నాయి. అతని సినిమాల్లో వుండే ప్లస్ పాయింట్ ఏమిటంటే- అతని సినిమాల్లో పాత్రలు నటించవు- జీవిస్తాయి.

అలాంటి ప్రేమకుమార్ ప్రముఖ హీరోయిన్ సురేఖని ప్రేమించాడు. ఆమెకూడా ఇతన్ని గాఢంగా ప్రేమించింది. ఈ విషయం పరిశ్రమలో చాలా తక్కువమందికి తెలుసు! అయితే ప్రేమకుమార్ బయట పులి-ఇంట్లో పిల్లి. తన గయ్యాళి భార్యకు దడుస్తాడు. కారణం- ఆమె తెచ్చిన లక్షలతోనే అతను

### నటుడు



ప్రస్తుతం సినిమాలు తీస్తున్నాడు.

ఆ రోజు ప్రేమకుమార్ ఎప్పటిలాగానే షూటింగ్ ముగించి, ఇంటికి వచ్చి భోంచేసి పడుకున్నాడు. బాగా అలసి వున్నాడేమో! వెంటనే నిద్ర పట్టింది. నిద్రలో ఈస్ట్‌మన్ కలలు... తనూ, సురేఖ కలసి యుగళగీతం పాడుకుంటున్నారు.

"డియర్! ఐ లవ్ యూ! ఈ ప్రపంచంలో నీలాంటి అందగత్తె లేదు. నీకు తగిన భర్తను నేనే..." అంటూ కలవరించసాగాడు.

హఠాత్తుగా మెలుకువ వచ్చింది ప్రేమకుమార్‌కు. ఎదురుగా గయ్యాళి భార్య గుడ్లెరచేసి భయంకరంగా చూస్తోంది. అంతే! అతనిలోని సహజ నటుడు విజృంభించాడు. వెంటనే కళ్ళు మూసుకుని "కట్! ఇప్పుడు గుర్రాలను ప్రవేశపెట్టండి" అన్నాడు డైరెక్టర్‌లా.

గయ్యాళి భార్యకు ఏదో అర్థమయింది.

"నిద్రలో కూడా సినిమాల పిచ్చేనా...?" అనేసి గయ్యాళి భార్య అక్కడి నుండి నిష్క్రమించింది.

— కె. కిరణ్ కుమార్

మీరు ఊహించని కొత్త శీర్షిక

# ఇది పాఠకుల అభిమాన శీర్షిక

విభిన్న అభిరుచుల సమ్మేళనంగా వెలువడే ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రికను ప్రతి వారం చదివి ఆనందించే లక్షలాది మా ప్రియ పాఠకుల కోసం వివిధ రంగాలకు సంబంధించిన ఈ ఆసక్తికరమైన పోటీని నిర్వహిస్తున్నాము.

ఈ పోటీలో పాల్గొనేందుకు మీరు కూపన్లు కత్తిరించి పంపనక్కరలేదు; వ్యాసాలు వ్రాసి పంపే అవసరమూ లేదు. సింపుల్‌గా మీరు ప్రతి అంశం క్రిందా మీకు తోచిన జవాబును వెంటనే ఓ కాగితం మీద అదే వరుస క్రమంలో వ్రాసి మాకు పంపండి చాలు!

సకాలంలో మాకు అందిన ఎంట్రీల పరిశీలన ద్వారా మీ అభిప్రాయాలన్నిటిని క్రోడీకరించి ఒక సమగ్రమైన అంచనాగా ప్రచురిస్తాము. అంటే, ఆయా అంశాలకు సంబంధించి అఖిలాంధ్ర పాఠకులుగా ఒక నిర్దుష్టమైన తీర్పును మీరు ఇవ్వబోతున్నారన్న మాట! ప్రామాణికంగా ఆంధ్రజ్యోతి సచిత్ర వార పత్రిక నిర్వహిస్తున్న ఈ పోటీ ద్వారా మీరు ప్రకటించే అభిప్రాయాలు ఆయా రంగాలలోని ప్రముఖులకు/ఔత్సాహికులకు టానిక్‌లా పనిచేస్తాయన్న విషయం వేరే చెప్పనవసరం లేదు.

## ఇవిగో మీరు పేర్కొనవలసిన అంశాలు

* 1985 నుంచి '86 మార్చి 31వ తేదీలోపు విడుదలైన తెలుగు చిత్రాలలో మీరు బాగా ఇష్టపడిన 10 సినిమాలు
* ఇదే కాలవ్యవధిలో విడుదలైన తెలుగు చిత్రాలలో మీకు నచ్చిన 10 పాటలు
* 1985 నుంచి 1986 మార్చి 31 వరకు తెలుగువారిలో ప్రముఖ వ్యక్తి ఎవరు?
* 1985తో మొదలై 1986 మార్చితో ఆఖరైన 15 మాసాల వ్యవధిలో వెలువడిన సీరియల్స్ (ఏ పత్రిక లోనివైనా)లో మీకు నచ్చిన 10 ఉత్తమ నవలలు
* మీకు నచ్చిన, మీరు మెచ్చిన పది మంది ఉత్తమ రచయితలు/రచయిత్రులు
* రాష్ట్రీయ, జాతీయ, అంతర్జాతీయ రంగాలలో '85- మార్చి '86 మధ్య మీకు ఆసక్తి కలిగించిన 10 సంఘటనలు
* జనవరి 1985 నుంచి ఇప్పటివరకు మీకు నచ్చిన 10 దూరదర్శిని కార్యక్రమాలు

కవరు మీద 'ఇది పాఠకుల అభిమాన శీర్షిక' అని వ్రాయాలి.

మీరు పంపిన ఎంట్రీల నుంచి లాటరీ ద్వారా ఎంపిక చేసిన యాభైమంది పాఠకులకు ఆరునెలల పాటు ఆంధ్రజ్యోతి సచిత్రవారపత్రిక బహుమతిగా పంపుతాము.

**ముగింపు తేదీ 15-5-1986**

చిరునామా:

ఇది పాఠకుల అభిమాన శీర్షిక,
కేరాఫ్ ఎడిటర్,
ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక,
పోస్ట్ బాక్స్ నెం. 712, లబ్బీపేట, విజయవాడ- 10.